సూర్య 18వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
ఆదివారం 22, డిసెంబర్ 2024 పేజీలు - 8

# పురపాలన అస్తవ్యస్తం

- సమస్యలతో తిరుమలగిరి మున్సిపాల్టీ సతమతం
- అధికారులు, పాలకవర్గం మధ్య ఆధిపత్య పోరు
- నిధులు లేక ఆగిపోయిన చెత్త సేకరణ వాహనాలు






తిరుమలగిరి, మేజర్‌న్యూస్ : పేరుగొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా తిరుమలగిరి మున్సిపాలిటి పరిస్థితి. పాలకవర్గం, సిబ్బంది ఆదిపత్యం పోరులో పాలన గాడి తప్పింది. అభివృద్ధి దేవుడెరుగు పారిశుద్ధ్యం,వీధీ దీపాలు,నీటి సరఫరా వంటి కనీస వసతులు కూడా పట్టించుకోవడం లేదు. చెత్త సేకరణ వాహనాలకు డీజిల్ డబ్బులు లేకపోవడంతో వారం రోజులుగా ఈ వాహనాలు రాకపోవడంతో ప్రజలు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. తిరుమలగిరి మున్సిపాలిటి పరిదిలో చెత్తసేకరణకు 8టాటా ఏస్‌లు, 2ట్రాక్టర్‌లు ఉన్నాయి. మున్సిపాలిటి పరిదిలోని 15వార్డులలో రోజు తప్పించి రోజు ఈవాహనాలు ఇండ్ల ముందుకు వెళ్ళితే ప్రజలు ఈవాహనాలలో చెత్తను వేస్తారు. అయితే నాలుగు నెలలుగా డీజిల్ బిల్లులు సుమారు రూ. 6లక్షల వరకు పెట్రోల్ బంకులలో బకాయిలు ఉండడంతో బంక్ యజమానులు డీజిల్ పోయడంలేదు. దీంతో డీజిల్ లేకపోవడంతో చెత్త సేకరణకు వెళ్లె వాహనాలు పూర్తిగా బంద్ అయిపోయాయి. దీంతో మున్సిపాలిటీ పరిదిలో చెత్తసేకరణ ఎక్కడికక్కడే మూలుగుతుంది. దీంతో మున్సిపాలిటి ప్రజలు ఆగ్రహంవ్యక్తం చేస్తున్నారు. పారిశుద్ధ్య నిర్వాహణ సరిగా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు.

***ఇన్‌చార్జిలతో ఇక్కట్లు :***
తిరుమలగిరి మున్సిపాలిటి 2018 ఆగస్టు 2వతేది ఏర్పడింది.

మిగతా 2లో

# వ్యవస్థీకృత నేరాలపైన ప్రత్యేక దృష్టి

## మల్టీ జోన్ 2 ఐజి సత్యనారాయణ ఐపీఎస్

*నల్గొండ జిల్లా బ్యూరో*



అసాంఘిక కార్యకలాపాలు పిడియస్ బియ్యం, ఇసుక రవాణా, గంజాయి, జూదం లాంటి అక్రమ రవాణాపై పటిష్ఠ నిఘా కఠిన చర్యలు. వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు వాటిని అదుపు చేయడానికి మరింత సమర్ధవంతమైన చర్యలు తీసుకుంటున్నామని మల్టీ జోన్ 2 ఐజి సత్యనారాయణ ఐపీఎస్ అన్నారు. జిల్లాలో పోలీస్ స్టేషన్లో తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్‌తో కలిసి మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి పలు రికార్డులను తనిఖి చేసి సిబ్బంది వివరాలు వారి పని యొక్క తీరు, పోలీస్ స్టేషన్ స్థితిగతులు తెలుసుకొని, సిబ్బంది కిట్లను పరిశీలించి మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లో ప్రజలు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సమర్థవంతమైన సేవలు అందించాలన్నారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చే బాధితులతో మర్యాదపూర్వకంగా మాట్లాడుతూ వారి పిర్యాదులు క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధితులకు సత్వర నాయం జరిగే విధంగా పనిచేయాలని తెలియజేశారు. సామాన్యుడు పోలీస్ స్టేషన్‌కి వస్తే తగిన న్యాయం జరుగుతుందనే భరోసా కల్పించే విధంగా పనిచేయాలని అన్నారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ వ్యవస్థీకృత నేరాలకు అడ్డుకట్ట వేయుటకు పోలీస్ శాఖ పటిష్టంగా పనిచేస్తుందని ఎవరైనా అలాంటి చర్యలకు పాల్పడితే ఎంతటి వారినైన ఉపేక్షించేది లేదని అన్నారు. జిల్లా సరిహద్దు ప్రాంతంలో అక్రమ గాంజా, పీడియస్ బియ్యం,అక్రమ ఇసుక రవాణా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాల పైన పటిష్ఠ నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రజా పంపిణీ వ్యవస్థ బియ్యం పేదలకు అందకుండా కొంతమంది అక్రమార్కులు ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తూ పక్కదారి పట్టిస్తూ పట్టుబడగా కేసులు నమోదు చేయబడ్డాయి తెలిపారు. జిల్లాలో అక్రమ గంజాయి రవాణా, వినియోగం, అమ్మకం చేసే వారిని గుర్తించి వారి పైన కేసులు నమోదు చేసి కౌన్సెలింగ్ కూడా

మిగతా 2లో

# బ్రాహ్మణ వెల్లముల ప్రాజెక్టు కింద ఎడమ కాలువ పనులు

## ఈనెల 25 లోపు పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



*నల్గొండ జిల్లా బ్యూరో*

బ్రాహ్మణ వెల్లెముల ప్రాజెక్టు కింద ఎడమ కాలువ పనులను ఈనెల 25 లోపు పూర్తిస్థాయిలో మొదలుపెట్టాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రెవెన్యూ ,ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శనివారం ఆమె నల్గొండ ఆర్డిఓ కార్యాలయంలో రెవెన్యూ, ఇంజనీరింగ్ అధికారులతో బ్రాహ్మణ వెల్లేముల ఎడమ కాలువ పనులపై సమీక్ష నిర్వహించారు. ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకం కింద కాలువల నిర్మాణానికి ఇదివరకే రాష్ట్ర ప్రభుత్వం 32 కోట్ల రూపాయలను విడుదల చేయడం జరిగిందని, ఇందులో భాగంగా ప్రత్యేకించి బ్రాహ్మణ వెల్లేముల లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ పనులు మొదలు పెట్టాలన్నారు. ఈ కాలువ వెళ్లే గ్రామాల రైతుల నుండి సేకరించిన భూములకు సంబందించిన పాసుబుక్కులు, ఇతర ధ్రువపత్రాలు, అక్విటేన్స్‌లను సేకరించి ఈనెల 25 లోపు పూర్తిస్థాయిలో కాలువ పనులు మొదలుపెట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నల్గొండ ఆర్డిఓ వై.అశోక్ రెడ్డి, బ్రాహ్మణ వెల్లెముల ప్రాజెక్టు డిప్యూటీ ఇంజనీర్ విఠలేశ్వర్, నల్గొండ తహసిల్దార్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# కోమటిరెడ్డి వెంకటరెడ్డి సీఎం కావచ్చు

- అన్ని అర్హతలు ఉన్నాయి
- 20 సంవత్సరాల నుండి పదవుల్లో ఉన్న అభివృద్ధి జరగలే
- కోమటిరెడ్డి బ్రదర్స్ ప్రజాశాంతి పార్టీలో చేరాలి
- వచ్చే సర్పంచ్ ఎన్నికల్లో ప్రజాశాంతి పార్టీ తరపున యువ అభ్యర్థులు బరిలో ఉంటారు : కేఏ.పాల్




*నల్గొండ జిల్లా బ్యూరో*

వచ్చే సర్పంచ్ ఎన్నికల్లో ప్రజాశాంతి పార్టీ తరపున యువ అభ్యర్థులను బరిలో దింపనున్నట్లు ఆ పార్టీ అధ్యక్షులు డాక్టర్ కే.ఏ.పాల్ వెల్లడించారు. గత పాలకులు, ప్రస్తుత పాలకులు తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేశారని పాల్ ఆరోపించారు. శనివారం నల్గొండ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సీఎం కాగల వ్యక్తి అని.. కానీ కాంగ్రెస్ పార్టీలో కోమటిరెడ్డి బ్రదర్స్‌కు అన్యాయం జరుగుతోందని పాల్ అన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ తన వెంట వస్తే వారికి మంచి భవిష్యత్తు

మిగతా 2లో

# రేపు బహిరంగ అమ్మకం

సూర్యాపేట (కలెక్టరేట్), మేజర్‌న్యూస్ : సూర్యాపేట జిల్లా పోలీసుకు చెందిన ప్రభుత్వ వాహనాల యొక్క పాత విడి పరికరాల (బ్యాటరీలు, టైర్స్) బహిరంగ అమ్మకం సోమవారం ఇందిరమ్మ కాలనీలోని పోలీసు కార్యాలయంలో నిర్వహించనున్నట్లు జిల్లా పోలీసు మోటార్ ట్రాన్స్పోర్ట్ అధికారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బహిరంగ వేలం నందు ఏవరైనా పాల్గొనవచ్చని, ఉదయం 9 గంటల వరకు హాజరుకావాలని తెలిపారు. ఇతర వివరాలకు ఆర్ఎస్ఐ సురేష్ 8712686019ను సంప్రదించాలని సూచించారు.

సూర్య



# పురపాలన అస్తావ్యస్తం

(మొదటిపేజీ తరువాయి)

ఇప్పటి వరకు మున్సిపాలిటి పూర్తి స్థాయి కమిషనర్ లేదు.మున్సపాల్టి ఏర్పడిన నాటి నుండి ఇన్చార్జి కమిషనర్ తప్ప రెగ్యులర్ నియామకం జరుగలేదు.దీనికి తోడు మున్సిపాల్టిలో టౌన్ ప్లానింగ్ అధికారి, ఏఈ(పబ్లిక్ హెల్త్) అధికారులు కూడా ఇన్చార్జిలు ఉండటంతో పాలన గాడి తప్పుతుంది. మున్సిపాలిటి పరిదిలో సరిపడా పారిశుద్ధ్య సిబ్బంది నియమించకపోవడంతో పారిశుద్ధ్య నిర్వాహణ నానాటికి తీసికట్టు గా మారింది.మున్సిపాలిటి పరిదిలోని శివారు ప్రాంతాలలో డ్రైనేజి నిర్మాణం అసంపూర్తిగా ఉండటంతో మురుగులో చెత్త పేరుకపోయి పందులు, దొమలు, స్వైర విహారం చేస్తుండటంతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. దుర్వాసనతో వీధులు కంపుకొడుతున్నాయి. వార్డులలో ఎక్కడ చెత్త అక్కడే పేరుకుపోతున్నది.ప్రధాన వీధులన్ని చెత్తమయంగా మారుతున్నాయి.దీనికితోడు మున్సిపాలిటి పరిదిలో పనిచేసే సిబ్బందికి గత నెల జీతాలు 20 రొజులు దాటినా రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**సమావేశం ఎప్పుడు ?**

మున్సిపాలిటి అభివృద్ధి పనులు సక్రమంగా జరగాలంటే ప్రతీ మూడు నెలలకు ఒకసారి పాలకవర్గం సమావేశం నిర్వహించి చేసిన పనులు ప్రతిపాదనలు ఆమోదించాలి. కాని తేది. 01-07-2024న జనరల్‌బాడి సమావేశం జరిగి అప్పటి నుండి సమావేశం జరగడం లేదు. అధికారుల, పాలకవర్గం ఆధిపత్య పోరులో పాలన అస్తవ్యస్తంగా మారింది. ఇప్పటికైనా పైఅధికారులు స్పందించి మున్సిపాలిటిని గాడిలో పెట్టాలని మున్సిపాలిటి ప్రజలు కోరుతున్నారు.

# వ్యవస్థీకృత నేరాల పైన ప్రత్యేక దృష్టి

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా అలవాటుగా నేరాలకు పాల్పడితే పిడి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు లబ్ధి చేకూర్చాలని ఉద్దేశంతో సన్న వడ్ల పైన ఇస్తున్న బోనస్ ఆసరాగా తీసుకుని కొంతమంది దళారుల,మిల్లర్లు రైతుల పేరిట ఇతర రాష్ట్రాలనుండి దిగుమతి చేసుకుంటున్నారు వారిని ఇప్పటికే గుర్తించి చెక్ పోస్ట్‌లో వద్ద పకడ్బందీ తనిఖీలు నిర్వహిస్తూ కట్టడి చేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం వాడపల్లి అంతర్రాష్ట్ర సరిహద్దు జిల్లాల చెక్ పోస్ట్ తనిఖి చేసి ఇతర రాష్ట్రాలనుండి అక్రమ పిడియస్, గంజాయి లాంటి రవాణా జరగకుండా 24/7 తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు, మిర్యాలగూడ రూరల్ సీఐలు వీరబాబు, కరుణాకర్, ఎస్సైలు లోకేష్, హరికృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు గణితంలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

## ప్రిన్సిపల్ ఎన్.సుధాకర్

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః గణితంలో రాయించిన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మహాత్మ జ్యోతిబాపూలే ప్రిన్సిపల్ ఎన్ సుధాకర్ తెలిపారు. ఆదివారం గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని ముందస్తుగా కొత్తగూడెం పరిధిలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల – కళాశాలలో శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ ఆదర్శంగా తీసుకొని గుణింతపు ఆసక్తిని. మేలువలను తెలుసుకొని ముందుకు సాగాలని అన్నారు. గణితం పట్ల విద్యార్థులు ఉన్న భయాన్ని పోగొట్టుకుని ఆసక్తిని పెంచుకుంటే అద్భుత సంచానికి అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం విద్యార్థులచే ప్రదర్శనలు నిర్వహించారు. ఈ ప్రదర్శనలో పాఠశాల విద్యార్థులతో తయారు చేసిన పలు ప్రయోగాల్ని పాఠశాల ఏర్పాటు చేసిన గింజ ప్రదర్శనలో గణిత సంకేతలను గణిత చిహ్నలను ప్రయోగాలను ప్రదర్శించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గోన్నారు.



# కోమటిరెడ్డి వెంకటరెడ్డి సీఎం కావచ్చు

(మొదటిపేజీ తరువాయి)

ఉంటుందన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి బ్రదర్స్ ఆర్ ఆర్ టాక్స్ వసూలు చేస్తున్నారన్న ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. కోమటిరెడ్డి బ్రదర్స్ ప్రజాశాంతి పార్టీలో చేరాలని, కోమటిరెడ్డి బ్రదర్స్ రేవంత్ రెడ్డి కన్నా వెయ్యిరెట్ల బలం కలిగిన సీనియర్ కాంగ్రెస్ నాయకులని తెలిపారు. ఒక బ్రదర్ సీఎం క్యాండిడేట్ అయితే తమ్ముడు హెూమ్ మినిస్టర్ క్యాండిడేట్ కలిగిన వాళ్లని, ఇంత బలం ఉన్నా గాని నల్లగొండ జిల్లాకు వీరు చేసిందేమీ లేదని ఆరోపించారు. రోడ్లు భవనాల శాఖ మంత్రి సొంత జిల్లాలో రోడ్లు అద్వానంగా ఉన్నాయని, దేవరకొండ నుంచి నల్లగొండ రోడ్డు మార్గం ప్రయాణం చేస్తే చాలు వీరి పాలన ఎలా ఉందో ప్రజలకు తెలిసిపోతుందన్నారు. గత ప్రభుత్వాలు శంకుస్థాపన చేసిన వాటిని ప్రారంభం చేసి మేమే చేశామని కాంగ్రెస్ ప్రభుత్వం గప్పాలు కొడుతోందని ఆరోపించారు కే ఏ పాల్. నల్లగొండ దత్తత తీసుకుంటా అన్న కేసీఆర్ కనుమరుగైపోయాడన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి బ్రదర్స్ ఆర్.ఆర్. టాక్స్ వసూళ్లు చేస్తున్నారని తనకు ఫిర్యాదులు వస్తున్నాయని పాల్ తెలిపారు. కేటీఆర్ తప్పులు చెస్తే అరెస్టు చేయాలని, కానీ రాజకీయ కక్షతో కాదని పాల్ చెప్పారు. అంతకంటే ముందు వందల మంది తప్పులు చేసిన వారు మోసం చేసిన వారు ఉన్నారని, వాళ్ళను రేవంత్ రెడ్డి ఎందుకు అరెస్ట్ చేయడం లేదని కే ఏ పాల్ ప్రశ్నించారు. ఆర్ కృష్ణయ్య లాంటి మంచి నేత కూడా బీజేపీ కీ సపోర్ట్ చేయడం బాధాకరమని పాల్ అభిప్రాయ పడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు తన పార్టీకి మద్దతు ఇవ్వాలని కేఏ పాల్ పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక తెలంగాణ ప్రభుత్వం లక్ష కోట్ల అప్పు చేసిందని తెలిపారు. ఆర్ఆర్ టాక్స్ కట్టని వారి బిల్డింగులు హైడ్రా పేరుతో 432 బిల్డింగులు కూల్చారని, పర్మిషన్లు ఇచ్చిన ఐఏఎస్ ఐపీఎస్ అధికారులను, ఇంజనీర్లను, ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. నల్గొండ లో ఔటర్ రింగ్ రోడ్డు మాటల్లోనే గాని చేతల్లో లేదని విమర్శించారు కే ఏ పాల్. ఉమ్మడి రాష్ట్రం నుండి ఐదు శాతం ఉన్న రెడ్డిలు 12సార్లు ముఖ్య మంత్రి పదవులు అనుభవించారని, 60 శాతం ఉన్న బీసీలు ఆంధ్ర, తెలంగాణలో ఒక్క బీసీ ముఖ్యమంత్రి కాలేదని తెలిపారు. కాంగ్రెస్ , బిఆర్ఎస్ రెండు ఒకటేనని, బీసీలపై ప్రేమ ఉంటే బిసి ముఖ్యమంత్రిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రతినిదులు, కోమటి రెడ్డి బ్రదర్స్ అందరూ రాజీనామా చేసి ప్రజాశాంతి పార్టీలో చేరితే కచ్చితంగా గెలుస్తారని వారికి కూడా తెలుసు అని.. వారికి రాజకీయ అనుభవం ఉందని కే ఏ పాల్ తెలిపారు. 100% అభివృద్ధి తాను చేసి చూపిస్తానని, అప్పులు కూడా తీరుస్తానన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ వీరిద్దరి వల్ల అభివృద్ధి కాదని ప్రజలకు తెలిసిపోయిందని, గ్రామాల్లో బిజెపి పార్టీ నామమాత్రం గానే ఉందని.. అందుకే ఈ పార్టీలను గుడ్ బై చెప్పి వచ్చే స్థానిక ఎన్నికలలో బీసీ మద్దతు పార్టీగా ప్రజాశాంతి పార్టీలో చేరాలని పిలుపునిచ్చారు. ఈసారి సర్పంచ్ ఎన్నికలో గెలిచేవారు తమ పార్టీలోకి రావాలని, తద్వారా ఊర్లను అభివృద్ధి చేస్తానని వెల్లడించారు. తెలంగాణను బంగారు తెలంగాణగా మారుస్తానని, ఈసారి తెలంగాణలో బీసీ పాలన రావాలి అని కోరుకుంటున్నానని, ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులు 2000, 3000రూ ఇచ్చి ఓటర్లను గొర్రెలుగా తయారు చేస్తున్నారని ఆరోపించారు. మోహన్ బాబు తో మాట్లాడించి మీడియాతో క్షమాపణలు చెప్పించానని, మీడియా మిత్రులకు ఏ సమస్య ఉన్నా తాను అండగా ఉంటానని తెలిపారు. చంద్రబాబు, రేవంత్ రెడ్డి గురు శిష్యులని... ఎవరి పాలన బాగుందంటే ఎవరు మర్డర్ బాగా చేశారు.. అడిగినట్లుందని ఎద్దేవా చేశారు. కే ఏ పాల్. ప్రెస్ మీట్ అనంతరం ప్రెస్ క్లబ్‌కు మొదటిసారి విచ్చేసిన డాక్టర్ కేఏ పాల్‌కు నల్లగొండ ప్రెస్ క్లబ్ తరపున జ్ఞాపిక అందజేశారు.

# సమగ్రశిక్ష ఉద్యోగులందరిని రెగ్యూలర్ చేయాలి




సూర్యాపేట, మేజర్‌న్యూస్ ః సమగ్రశిక్ష ఉద్యోగులందరికి విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యూలర్ చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో జరుగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్షా శిభిరాన్ని సందర్శించి ఆయన మాట్లాడారు. 2023 సెప్టెంబర్ నెలలో సమ్మె చేస్తున్నప్పుడు అప్పటి పిసిసి అధ్యక్షుడు, నేటి ముఖ్యమంత్రి సమ్మె శిభిరానికి హాజరై మాట్లాడుతూ అప్పటి వరకు పేస్కేల్ ఇస్తామని అలాగే అందులోని రెగ్యూలర్ చేస్తామని హామీ ఇచ్చి ఉన్నారని అట్టి హామీని తక్షణమే అమలు చేయాలని ఆయన కోరారు. సుమారు 18 సంవత్సరాల నుండి మన జిల్లాలో 784 మంది రాష్ట్రవ్యాప్తంగా 19600 మంది పైగా ఉద్యోగులు పాఠశాల విద్యా యొక్క మెరుగు కోసం ఎంతో కృషి చేస్తున్నారని వారిలో చాలా మంది ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు పదవి విరమణ చేస్తున్న వారికి, చేసిన వారికి 20లక్షలు అందించాలని, విద్యాశాఖ నియామకాలలో వేటేజి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమగ్రశిక్ష అభియాన్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పక్కాగా చేపట్టాలి

## కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు దొనకొండ శ్రీనివాస్



చివ్వెంల, మేజర్‌న్యూస్ ః పేదవాడి సొంత ఇంటి కల కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు దొనకొండ శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల పరిధిలోని గుంజలూరు గ్రామంలో ఇంటింటి ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వంలో డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని ఉన్న ఇల్లులు పీకేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీది కాంగ్రెస్ పార్టీ ఇచ్చే ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా ఇల్లు లేని పేదవారికి ఇంటి స్థలం, ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. సర్వే పారదర్శకంగా నిర్వహించాలని ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని అధికారులకు సూచించారు. సర్వే కోసం ఇంటికి వచ్చిన అధికారులకు సరైన ఆధారాలు అందించి వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సహస్, మాజీ సర్పంచ్‌లు దొనకొండ వీరయ్య, అమరారపు శ్రీనివాస్, రైతు కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సుంకరి ఉపేందర్, ఐతరాజు రామ్మల్లు, పుల్లయ్య, రమేష్, అంజయ్య, శ్రీను, బాబు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్దలతో ‘దనుర్మాస పూజలు

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః పట్టణంలోని శ్రీ వేణుగోపాల సీతారామ చంద్రస్వామి దేవాలయంలో ‘దనుర్మాస ఉత్సవాలు భక్తి శ్రద్దలతో కొనసాగుతున్నాయి. శనివారం భక్తులే ˚యలుగా కీతా మల్లిఖార్జున్ రావువిజయలక్ష్మి దంపతులు స్వామివారి వాహన సేవను జరిపించారు. సీతాలక్ష్మణ సమేతంగా రామచంద్ర స్వామి, గోదాదేవి మండపంలో భద్రపీఠంపై వేంచేసి పూజలు జరిపారు.మహిళలు హారతులతో దేవాలయం చుట్టూ ప్రదిణ గావించారు.ఉదయం భక్తుల గోత్రనామాలు, విష్ణుసహస్త్రం,గోదా,రామానుజ అష్టోస్త్రోత్రం చేశారు. ‘దనుర్మాసం సందర్భంగా దేవాలయాన్ని రంగురంగుల విద్యుత్ ‘దీపాలతో,మామిడి తోరణాలతో, పూలతో అలంకరించారు. కార్యక్రమంలో ఈవో గుజ్జుల కొండారెడ్డి, కోట సూర్యప్రకాష్‌రావు, పొనుగూటి అశోక్, గుండా రమేష్,వంకాయల పద్మ, స్థానాచార్యులు, ఆలయ అర్చకులు మురళీకష్ణమాచార్యులు పాల్గొన్నారు.

# భక్తిపారవశ్యంతోనే మానసిక ప్రశాంతత

## పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి



సూర్యాపేట, మేజర్‌న్యూస్ : భక్తి పారవశ్యంతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని పీసీసీ సభ్యులు, పబ్లిక్‌క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట పట్టణంలోని శభరినగర్‌లో శ్రీధర్మశాస్త్ర అన్నదాన సేవా సమితి నిర్వాహకులు యర్రంశెట్టి ఉపేందర్, నర్సయ్య, వెంపటి పురుషోత్తం ఆధ్వర్యంలో పడిపూజను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేసి స్వామి వారికి పంచామృతాలతో అభిషేకాలు, అర్చనలు, పూలతో పూజలు చేసి మాట్లాడారు. ప్రతినిత్యం దీపారాధన చేసి పూజలు చేస్తే స్వామి వారి ఆశీస్సులు పొంది ప్రతిఫలం పొందుతారన్నారు. వంటిపూట భోజనంతో అనునిత్యం పూజలు చేస్తూ కఠిన దీక్షలు చేస్తున్న వారికి అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులు తప్పక ఉంటాయన్నారు. గత 37 సంవత్సరాలుగా అయ్యప్ప స్వాములకు అన్నదానం చేస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గీత జయంతి సందర్భంగా

# హాలియాలో అన్నదాన కార్యక్రమం




హాలియా, మేజర్‌న్యూస్ : గీత జయంతి సందర్భంగా సమ్మాన్ కార్యక్రమంలో భాగంగా విధ్యార్థులకు అన్నదానం కార్యక్రమం చేపట్టిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి. గీత జయంతి సందర్భంగా అనుముల మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలలో చదువుతున్న 8, 9, 10వ తరగతి విద్యార్థులకు భగవద్గీతలను బహుకరించడం జరిగింది. హెచ్.జి.హలదార దాస్, హెచ్.జి. రామలక్ష్మణ దాస్ ప్రభుల ఆధ్వర్యంలో హాలియా లోని పదవీ విరమణ పొందిన ఉద్యోగుల భవనంలో జరిగింది. ఈ సందర్భంగా ఇస్కాన్ ఆచార్యులు భగవద్గీత యొక్క ఆవశ్యకతను, దానిని ఎందుకు చదవాలో, ఎవరు చదవాలో, గీతను చదవడం వలన కలిగే ప్రయోజనాలను వివరించడం జరిగింది. ఈ అనుముల మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి, ఇస్కాన్ సంస్థ ప్రచారకులు రామలక్ష్మణ దాస్, హలధార దాస్, కత్తి కోటి రెడ్డి, రవీందర్, శాగం కృష్ణా రెడ్డి, వెంకట్రామి రెడ్డి, శైలజ, సైదిరెడ్డి, రవి, చామకూరి లింగా రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, జయ మాతాజీ, భాస్కర్ రెడ్డి, సతీష్, మండలంలోని ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ అయినటువంటి బుసిరెడ్డి పాండురంగా రెడ్డి చక్కని ఆహారాన్ని అందించారు. వారి యొక్క ఉదార స్వభావాన్ని మరొక్క సారి అందరికీ తెలిసేలా చేశారు. ఇటువంటి మంచి కార్యక్రమాలకు తమవంతుగా ఎల్ల వేళలా సహాయ సహకారాన్ని అందిస్తా మని చెప్పడం జరిగింది. మున్ముందు కూడా ఇలాంటి కార్యక్రమాలు జరిగితే సహాయం చెయ్యడానికి ముందుంటామని వాగ్దానం చేయడం జరిగింది.

# ది రెయిన్‌బో గ్రూప్ ఆఫ్ స్కూల్లో మాథ్స్ డే వేడుకలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : మాల్ వెంకటేశ్వర్ నగర్‌లోని ది రెయిన్‌బో గ్రూప్ ఆఫ్ స్కూల్లో విద్యార్థులు మ్యాథ్స్ డే వేడుకలు నిర్వహించారు. శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం మాథ్స్ డే వేడుకలు నిర్వహిస్తున్నట్లు ది రెయిన్బో గ్రూప్ ఆఫ్ స్కూల్ అకాడమిక్ డైరెక్టర్ కాజా నవాజ్ ప్రిన్సిపాల్ వీరేశం తెలిపారు. విద్యార్థులు వివిధ రకాల పరికరాలను తయారు చేశారు. గణితానికి సంబంధించిన ఎక్స్పరిమెంట్ విద్యార్థులు చేయడం పట్ల స్కూల్ మేనేజ్మెంట్ హర్షం వ్యక్తం చేశారు. శంకర్, రమేష్, సత్యనారాయణ, కళమ్మ, సుధా తదితరులు ఉన్నారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు. స్కూల్ అధ్యాపకులు సిబ్బంది డైరెక్టర్. కాజ నవాజ్‌ను, ప్రిన్సిపాల్ వీరేశంను ఘనంగా సన్మానించారు.

# యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానమునకు భక్తుల విరాళాలు




యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం నకు అగ్గనూరు శివరామ కృష్ణ గౌడ్, స్వప్న దంపతులు ఎన్ఆర్ఐ దివ్య విమాన గోపురమునకు బంగారు తాపడము పనుల నిమిత్తము రూ. 1,00,000/- చెక్కును, సైదిరెడ్డి, మిర్యాలగూడా వాస్తవ్యులు శ్రీ స్వామి వారి నిత్యాన్నదాన పథకమునకు 2000 కిలోల బియ్యము విరాళముగా ఆలయ ఈవో భాస్కరరావుకు అందజేసినారు.

# సీఎం సహాయ నిధి చెక్కులు అందజేత



మునుగోడు.మేజర్ న్యూస్.: మండలంలోని పులిపలుపుల గ్రామానికి చెందిన అనంతుల జ్యోతి, ఖమ్మంపాటి సురేష్, మునీర్ భాషా, ఖమ్మంపాటి రాజు, వి.రాములు ఇటీవల అనారోగ్యానికి గురై ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది సీఎం సహాయ నిధి కోరుకు దరఖాస్తు చేసుకున్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజురైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదుల, ఉపాధ్యక్షులు దోటి నారాయణతో కలిసి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముత్తార్ భాష, బొడ్డుపల్లి నగేష్, జనగాం లింగాస్వామి, బోలుగురు గోపి, తదితరులు పాల్గొన్నారు.

**హుజూర్ నగర్‌రూరల్ :** సిఎం సహాయని‘ది పథకం పేదలకు వరంలాంటిదని స్లాక్ కాంగ్రెస్



అ‘ద్యసుడు అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్ అన్నారు. శనివారం మండలంలోని బూరుగడ్డ గ్రామానికి చెందిన ఇరుగు నవీన్ ఇటీవల ప్రమాదానికి గురికావడంతో వైద్య ఖర్చుల నిమిత్తం సిఎం సహాయని‘ది పథకానికి దరఖాస్తు చేసుకోగా, రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో మంజూరైన రూ.15వేల విలువ గల సహాయని‘ది చెక్కును అరుణ్‌కుమార్ నవీన్ అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సరేమ పథకాలను అర్హులైనవారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సరేమమే ‘ద్యేయంగా పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అ‘ద్యసుడు యరగాని భీం,నాగరాజు పాల్గొన్నారు.

# పిల్లలకు పౌష్టికాహారం ద్వారా రోగనిరోధక శక్తి పెరుగుతుంది

## సి.ఎచ్. పద్మ ప్రధానోపాధ్యాయురాలు

భువనగిరి, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే "పేరెంట్స్ టిచర్స్ మీటింగ్"లో భాగంగా శనివారం "తెలంగాణ ఆహారోత్సవ" కార్యక్రమాన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, బంజారాహిల్స్‌లో ఘనంగా నిర్వహించారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు పద్మ మాట్లాడుతూ పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు, పౌష్టికాహారం అందించడం ప్రభుత్వాల భాధ్యత అని ఆమె అన్నారు. అందులో భాగంగా పేరెంట్స్, టీచర్స్ సహకారంతో విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్నామని ఆమె అన్నారు. పౌష్టికాహారం ద్వారా రోగ నిరోధక శక్తి పెరుగుతుందని ఆమె తెలిపారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారని, పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎం.రాజిరెడ్డి, జి.శంకర్, బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కన్వీనర్ ఆవుల వినోద్ కుమార్, కొడారి వెంకటేష్, పేరెంట్స్ రేష్మ, చిన్న, నరేష్, అశోక్,నర్మద, గంగ, రాధిక, పుష్పలత ఉపాధ్యాయులు శ్రీలత, రజినీ దేవి, కళ్యాణి, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



### దేవస్థానం కళ్యాణకట్టలల్లో పనిచేస్తున్న

# నాయి బ్రాహ్మణులను దేవస్థానం ఉద్యోగులుగా గుర్తించాలి

## దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖకు వినతి పత్రం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర దేవాదాయ పర్వవరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండ సురేఖని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. యాదగిరిగుట్ట ఆలయం అభివృద్ధిపై, అదేవిధంగా దేవస్థాన కళ్యాణ కట్టలో పనిచేయుచున్న నాయి బ్రాహ్మణులను దేవస్థానం ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ యాదగిరిగుట్ట నాయి బ్రాహ్మణుల సోదరులతో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మంత్రివర్యులు సురేఖకి వినతి పత్రం అందజేశారు. దేవస్థాన కళ్యాణకట్టలల్లో పనిచేయుచున్న 96 మందిలో, 63మంది పురుషులు, 33 మంది మహిళలను ఆలయ ఉద్యోగులుగా గుర్తింపు ఇచ్చి. వారికి ఉచిత వైద్య సదుపాయాలు, ఆరోగ్య బీమా,జీవిత భీమా కల్పించాలని కోరారు.

# సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం లాంటిది

### – భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



పెద్ద అంబర్‌పేట్‌లోని క్యాంప్ కార్యాలయంలో భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని 17 మంది లబ్ధిదారులకు7 లక్షల 17 వేల 5వందల రూపాయల చెక్కులను భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం లాంటిదని, ఆపదలో మెరుగైన వైద్యం కోసం కార్పొరేట్ ఆసుపత్రిలో చేరిన పేదల కోసం ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.

# అమిత్ షా క్షమాపణ చెప్పాలి

### దండేంపల్లి సత్తయ్య

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : అమిత్ షాను మంత్రి పదవి నుంచి తొలగించాలి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హెూమ్ మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యల పైన దేశ ప్రజలకు భేషరతుగా క్షమాపణ చెప్పి మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ నల్లగొండ మండలం అప్పాజీపేటలో శనివారం ప్రజా సంఘాలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ మాట్లాడుతూ బడుగు, బలహీన, అట్టడుగు వర్గాల ప్రజలందరికీ సమన్యాయం జరగాలని సామాజిక, రాజకీయ, ఆర్థిక, సంస్కృతి రంగాలలో జాతి నిర్మాణం కోసం పాటుపడిన అంబేద్కర్ పట్ల రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన కేంద్ర మంత్రి అమిత్ షా అవహేళనగా మాట్లాడడం యావత్ దేశ ప్రజలందరినీ అవమానపరచడమేనని అన్నారు. గౌరవ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పందించి అమిత్ షాను మంత్రి పదవి నుంచి వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం ద్వారా సర్వహక్కులు కల్పించి సమానత్వం కోసం కృషిచేసిన అంబేద్కర్ను ప్రజలు దైవంగా భావిస్తున్నారని అన్నారు. అలాంటి మహనీయుని పట్ల అమీషా చేసిన వ్యంగ్య వ్యాఖ్యలు దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గంగుల సత్తయ్య, తవిటి మహేందర్, కట్ట వెంకన్న, కల్లూరి శ్రీశైలం, నడిగోటి గోపాల్, గుడుగుంట్ల నరసింహ, పెద్దవోని ఆంజనేయులు, ఓరుగంటి రాజేష్, పెదవుని సైదులు, కట్టా రామచంద్రయ్య, ఓర్సు వెంకన్న, మాసయ్య, కల్లూరి యాదగిరి, ఒంటిపాక పవన్, పోలే సైదులు తదితరులు పాల్గొన్నారు.

**సూర్యాపేట :** అంబేద్కర్ గురించి అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వైఖరి రాజ్యాంగ విరుద్ధమని అతనిని వెంటనే బర్తరఫ్ చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో కామ్రేడ్ ధర్మబిక్షం భవన్ సిపిఐ జిల్లా కార్యాలయంలో ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అమిత్‌షా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. అంబేద్కర్ పేరును పలకటం ఫ్యాషన్ కాదని అది సమానత్వం, స్వాతంత్ర్యం సామాజిక మార్పు కోసం జరిగిన విప్లవానికి ప్రతీక అని పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వం వచ్చాక దేశంలో హిందూ మతోన్మాదంతో అంబేద్కర్ రాజ్యాంగాన్ని మార్చాలని, అదేవిధంగా దాని ఆనవాలు లేకుండా చేయాలని అనేక ఎత్తుగడలు వేస్తూ ఏదో ఒక రూపంలో దళితులను మైనార్టీలను ప్రశ్నించే వాళ్లను అణిచివేస్తూ హిందుత్వ విధానాలను అమలు చేస్తుందని అన్నారు. దళితులు బడుగు, బలహీన వర్గాలు నేడు దేశంలో స్వేచ్ఛా వాయువులను పీలుస్తుందంటే కేవలం అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా ఇచ్చిన హక్కు తప్ప ఏ దేవుడు ఇచ్చింది కాదని స్పష్టం చేశారు. ఎన్నికల ముందు అంబేద్కర్ పేరు జపం చేసి అధికారంలోకి వచ్చిన బిజెపి నేడు అంబేద్కర్ పేరు ఎత్తకూడదని చెప్పటం సిగ్గుచేటన్నారు. బిజెపి ప్రభుత్వం మతోన్మాదాన్ని పెంచి పోషించడానికి అనుసరిస్తున్న విధానాలను ప్రతి ఒక్కరూ ఖండించాలని అన్నారు. లేకపోతే రాబోయే కాలంలో దళిత, బహుజనులు, మైనార్టీలు ప్రశ్నించే వారు పెను ప్రమాదాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బూర వెంకటేశ్వర్లు, తిరుమలగిరి మండల కార్యదర్శి ఖమ్మంపాటి రాము, పట్టణ కార్యవర్గ సభ్యులు రెగట్టి లింగయ్య, ఎండి పాషా, నాయకులు పొదిల లింగయ్య, ఐతరాజు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

**భువనగిరి :** పార్లమెంటు సాక్షిగా కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ సోమవారం జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ పిలుపునిచ్చారు. శనివారం సిపిఎం కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర మనువాద సిద్ధాంతాన్ని తీసుకురావాలని ప్రయత్నం చేస్తుందని వారు అన్నారు. అదేవిధంగా ఒకే దేశం ఒకే ఎన్నిక విధానాన్ని బలవంతంగా రాష్ట్రాలకు వృద్దాలని బిజెపి చేసే ప్రయత్నం రాష్ట్రాల అభివృద్ధిని కుంటుపడేసే విధంగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంట్ సాక్షిగా భారత రాజ్యాంగ హక్కులను కల్పించిన బాబాసాహెబ్ అంబేద్కర్ పట్ల కేంద్ర హెూమ్ మినిస్టర్ గా ఉండి అనుచిత వాఖ్యలు చేయడం బిజెపికి అంబేద్కర్ పట్ల రాజ్యాంగం పట్ల ఉన్న గౌరవం బట్టబయలు అయిందని వారు అన్నారు. దేశంలో మనువాద సిద్ధాంతాన్ని తీసుకురావాలని సెక్యులర్ భారతదేశంగా ఉన్న దానిని మతోన్మాద దేశంగా మార్చాలని కుట్ర బిజెపి చేస్తుందని వారు అన్నారు. ఇదే కాకుండా ప్రజలపై అనేక విధాలుగా భారాలు మోపి, రైతులను కార్మికులను మహిళలను విద్యార్థి యువజనలను మోసం చేసే విధంగా పరిపాలన సాగిస్తుందని వారు అన్నారు. ఈ నేపథ్యంలో అమిత్ షా అంబేద్కర్ పై చేసిన వాఖ్యలను వ్యతిరేకిస్తూ సోమవారం మంగళవారం రెండు రోజులపాటు మండలం మరియు గ్రామీణ స్థాయిలో సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని వారు పిలుపునిచ్చారు. వీరితోపాటు రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమ డుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు అభినందన




చౌటుప్పల్.మేజర్‌న్యూస్ ః అండర్ 14 విభాగంలో స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి పుట్బాల్ పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిన్న కొండూరు విద్యార్థి ఎం ప్రణీత ఎంపికైనట్లు ఈ నెల చివరలో వనపర్తిలో జరిగే రాష్ట్ర స్థాయి క్రీడలకు పాల్గొంటున్నట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులుకే యాదగిరి రెడ్డి తెలిపారు. సీఎం కప్ జిల్లా స్థాయి పుట్బాల్ పోటీలలో భాగంగా భువనగిరిలో జరిగిన పుట్బాల్ పోటీలలో జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించారని ఆ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు ఉజ్జిని కవిత తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా శాంతినికేతన్ స్కూల్లో ఫుడ్ ఫెస్టివల్ వేడుకలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : మాల్ వెంకటేశ్వర్ నగర్‌లోని శాంతినికేతన్ హైస్కూల్లో ఫుడ్ ఫెస్టివల్ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల వంటకాలు చేసి రుచి చూపించారు. వచ్చిన అతిథులు వంటకాల రుచి చూసి డబ్బులు పెట్టుకోని తిన్నారు. ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ బోదాసు శ్రీనివాస్, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు. విద్యార్థులచే హెూటల్ పెట్టి, వచ్చిన వారికి సర్వీస్ చేయడం పలువురిని ఆకట్టుకున్నది. పదిమంది విద్యార్థులు కలిసి హెూటల్ ఏర్పాటు చేశారు. హెూటల్లో నాణ్యమైన వంటకాలు అందించడం పట్ల ప్రిన్సిపాల్ విద్యార్థులను అభినందించారు. అదేవిధంగా స్కూల్ మేనేజ్మెంట్ ని, సిబ్బందిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంగరేకుల లక్ష్మి గోపాల్ అభినందించారు.

# గుట్టలో ఘనంగా వైయస్ జగన్ జన్మదిన వేడుకలు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు ఒడ్లోజు వెంకటేష్ ఆధ్వర్యంలో ఆ పార్టీ అధినేత ఆంధ్ర ప్రదేశ్ మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మ దిన వేడుకలు యాదగిరిగుట్టలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్లోజి వెంకటేష్ మాట్లాడుతూ జననేత జగన్ ఆంధ్రప్రదేశ్లో పెద్ద ఎత్తున అభివృద్ధి చేశారని అన్నారు. ఆయన వల్ల రెండు తెలుగు రాష్ట్రాల్లోని పేదలకు ఎంతో మేలు జరిగిందని అన్నారు. దివంగత మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి తనయుడు గా జగన్ ప్రవేశపెట్టిన అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతగానో లబ్ధి చేకూర్చాయని అన్నారు. ఆయన పుట్టినరోజు జరుపుకోవడం ఆనందదాయకమని అన్నారు. తిరిగి మళ్ళీ జగన్ ఆంధ్రప్రదేశ్లో ముఖ్యమంత్రి అవుతారని అన్నారు. ఆయన మళ్లీ ముఖ్యమంత్రి కావాలని మనస్ఫూర్తిగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని కోరుకుంటున్నామని అన్నారు. ఆయన నాయకత్వంలో పార్టీని తెలంగాణలో కూడా పెద్ద ఎత్తున బలపేతం చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నాయకులు కార్యకర్తలు అభిమానులకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పేదలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ బొమ్మలరామారం నాయకులు సురవి వెంకటేష్ గౌడ్, స్థానిక నాయకులు కల్వకులను సతీష్, నగేష్, యాదగిరి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వయంభుగా వెలసిన గోడకొండ్ల వేణుగోపాలస్వామి కృష్ణుడు

## హిందూ ధర్మ రక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## భరత్ గురుస్వామి, ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్

## వేణుగోపాల స్వామి దేవాలయంలో అయ్యప్పలు గిరి ప్రదక్షణ





చింతపల్లి, మేజర్‌న్యూస్ : హిందూ ధర్మ రక్షణకు, సనాతన ధర్మానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ చైర్మన్ అంగిరేకుల గోపాల్, అయ్యప్ప గురు స్వామి ఇడుకుల్ల భరత్ అన్నారు. శనివారం వేణుగోపాల్ స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజ అనంతరము ప్రతిరోజు ప్రతి ఇంట్లో భాగంగా ఈరోజు వేణుగోపాల్ స్వామి దేవాలయంలో అయ్యప్పలు శరణు ఘోష చెప్పారు. గత 900 సంవత్సరాల పురాతన వేణుగోపాల స్వామి దేవాలయంలో అయ్యప్పలు శరణు ఘోషను చెప్పడం తమ అదృష్టంగా భావిస్తున్నామని అయ్యప్ప స్వాములు తెలిపారు. అదేవిధంగా మాజీ వార్డు నెంబర్, గ్రామ పెద్ద శంకర్ సార్ మాట్లాడుతూ సనాతన ధర్మం గురించి గొప్పగా చెప్పారు. ప్రతి హిందువు వారానికి ఒక్కసారైనా గుడికి రావాలని, ప్రతి గ్రామంలో ఉన్న దేవాలయాన్ని సందర్శించాలని, గ్రామాలలో ఉన్న దేవాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. హిందువుగా పుట్టడమే గొప్ప విషయమని, ఆ భగవంతుడు ఇచ్చిన ప్రసాదమన్నారు. ఈ కార్యక్రమంలో పూజారి వైద్యుల ప్రవీణ్ శర్మ, ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప స్వాము లు, గ్రామ పెద్దలు, ఇడుకుల్ల. రాము, రామేశ్వరమ్మ,కుటుంబ సభ్యులు, నిరంజన్ గౌడ్, యాదయ్య, లక్ష్మణ్ సాగర్, గోవిందరాజు ఉన్నారు. ప్రతిరోజు ప్రతి ఇంట్లో శరణు ఘోషలో భాగంగా గోడకొండ్ల కాంటెస్టెంట్ సర్పంచ్ లగ్గోని అశ్విని యాదయ్య ఇంట్లో అయ్యప్పలు శరణు ఘోష నిర్వహించారు.

# ఆలయంలో వైభవంగా ధనుర్మాస ఉత్సవాలు

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : శ్రీ యాదగిరి లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో అత్యంత వైభవోపేతముగా నిర్వహిస్తున్నటువంటి ధనుర్మాస ఉత్సవములో భాగంగా శనివారం 6వ రోజు. భగవద్ కైంకర్యంలో అప్పుడే ప్రవేశించిన సౌందర్యవతి ఆయన గోపాంగనను మిత్ర సమూహములోకి చేర్చుకున్నారు. పక్షులకు ఉండబడే కాల జ్ఞానం తూచా తప్పకుండ పాటిస్తాయి. అలానే మనము కూడా ఈ కాలాన్ని వృథా చేయక మంచి జ్ఞానాన్ని సంపాదించుకోవాలి. శకటాసుర సంహారం, పూతనా సంహారాన్ని ఈ పాశురంలో వర్ణించారు. ఆండాళ్ దివ్య తిరువడిఘళే శరణం ఉదయం ధనుర్మాస ఉత్సవాలలో అధిక సంఖ్యలో మహిళలు మంగళ హారతులతో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.



# విద్యార్థులు గణితంలో నైపుణ్యాన్ని సాధించాలి

## గౌతమ్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ తిక్కిశెట్టి సందీప్



భువనగిరి, మేజర్‌న్యూస్ : విద్యార్థులు గణిత శాస్త్రంలో తమ నైపుణ్యాన్ని సాధించుకోవాలని గౌతమ్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తిక్కిశెట్టి సందీప్ అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని గౌతమ్ మోడల్ స్కూల్‌లో శ్రీనివాస రామానుజన్ ఫెలో ఆఫ్ ది ట్రినిటీ పొందిన తొలి భారతీయుడుగా గుర్తుకు తెచ్చుకున్న గణిత శాస్త్ర మేధావి, గణిత శాస్త్రం దినోత్సవం పురస్కరించుకొని ఆయన జన్మదిన సందర్భంగా జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆయన నిరుపేద కుటుంబంలో జన్మించి రామానుజన్ గణితం పై మక్కువ చూపించి శ్రద్ధ వహించడంతో తన మెదస్సుతో ఇష్టమైన గణిత సూత్రాలను అవలీలగా చేసి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నాడని మహా మేధావిని అన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ 22న భారతీయ గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకుంటామని అన్నారు. గణిత శాస్త్రజ్ఞుడు అంటే సాధారణంగా గణిత సమస్యలను పరిష్కరించడానికి వారి పనిలో గణిత శాస్త్రం యొక్క విస్తృతమైన జ్ఞానాన్ని ఉపయోగించే వ్యక్తిగా గుర్తింపు పొందారు.గణిత శాస్త్రాన్ని ప్రాచీన కాలం నుండి ఎంతోమంది భారతీయులు అభివృద్ధి పరుస్తూ వచ్చారు.భారతీయ గణిత ఆవిష్కరణలో ముఖ్యమైనదిగా సున్న వాడకం గణనీయమని అన్నారు.విద్యార్థులు ముఖ్యంగా గణిత శాస్త్రంలో నైపుణ్యాన్ని సాధిస్తే ప్రపంచాన్ని జయించవచ్చని అన్నారు. అందుకే అన్ని సబ్జెక్టులలో గణిత శాస్త్రం చాలా కష్టంగా ఉంటుందని, కానీ గణిత శాస్త్రం యొక్క సూత్రాలు అర్థం చేసుకుంటే గణితశాస్త్రం అంతా సులువైన సబ్జెక్టు మరేది ఉండదని ఆయన తెలిపారు. విద్యార్థులు గణిత శాస్త్రంలో అధిక మార్కులు సాధించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. అందుకే గణితంలో మార్పు సాధించిన వారు ఉన్నత స్థానాల్లో ఉన్నారని ఆయన గుర్తు చేశారు.ఈ సందర్భంగా 5 వ తరగతి విద్యార్థి బైరపాక నతానియల్, జి సహస్ర, ప్రణీత్ తదితర విద్యార్థులు తమ ప్రతిభను చాటుకొని,మ్యాస్ ఫెయిర్ ని ప్రదర్శించారు. నేటి విద్యార్థులే భావితరాలకు పౌరులని అన్నారు. ఈ కార్యక్రమంలో గణిత శాస్త్ర ఉపాధ్యాయులు జడల బాలకృష్ణ,మామిండ్ల స్రవంతి,కోక్కల కొండ శిరీష, అడ్ల ప్రవళిక, గట్టు వెంకటేశ్వర్లులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు అధికారులకు లబ్దిదారులు అందుబాటులో ఉండాలి

## మునుగోడు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఆరెళ్ళ సైదులు



మునుగోడు.మేజర్ న్యూస్.: ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు లబ్దిదారులు అధికారులకు అందుబాటులో ఉండాలనీ మునుగోడు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఆరెళ్ళ సైదులు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో అధికారులు ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజా పాలనలో సమర్పించిన దరఖాస్తుల ఆధారంగా లబ్దిదారుల ఇండ్లను అధికారులకు చూపించారు. అధికారులు లబ్దిదారుల వివరాలను సేకరించి ఆన్‌లైన్ యాప్‌లో నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మేజర్ గ్రామ పంచాయితీ కార్యదర్శి పి. రాజశేఖర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ పారిజాత, స్పందన, దుబ్బ ప్రభాకర్, డప్పు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా అమ్మినా, కొన్నా కఠిన చర్యలు

## ఎక్సైజ్ సిఐ సైదులు 80 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలంలో గుడుంబా అమ్మిన, కొన్న, తయారుచేసిన కఠిన చర్యలు ఉంటాయని నాంపల్లి ఎక్సైజ్ సీఐ సైదులు అన్నారు. శనివారం మండలంలోని బోటి మీద తండా, పాలెం తండా, ఎర్రమట్టి తండాలలో సారా తయారు స్థావరాలపై దాడి చేసి 80 లీటర్ల పానకాన్ని ధ్వంసం చేసినట్లు సిఐ సైదులు తెలిపారు. ఈ దాడుల్లో జిల్లా టాస్క్‌ఫోర్స్ సిబ్బంది, నాంపల్లి సర్కిల్ సిబ్బంది. అశోక్, నాగేశ్వరరావు, నాగరాజు తదితరులు ఉన్నారు.

# ధర్మ సమాజ్ నిరాహార దీక్షకు మద్దతు

## పాలడుగు నాగార్జున



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఉచితవిద్యా, ఉచితవైద్యం,ఉపాధి, భూమి, ఇండ్ల స్థలాల కొరకై ఆమరణ నిరాహార దిక్షకు కే.వీ.పీ.యస్ సంపూర్ణ మద్దతు. నిరుపేదలకు భూమి ఇండ్లు విద్యా వైద్యం ఉపాధి కొరకు నల్గొండలో ఆమరణ నిరహార దిక్ష కు దిగిన ధర్మ సమాజ్ పార్టీ నాయకులు తలారి రాంబాబు శ్రీనులకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్న కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున తెలిపారు. శనివారం పూలె విగ్రహం ముందు 2వ రోజు జరుతున్న దీక్షకు మద్దతుగా పాల్గొని మాట్లాడుతు పాలకులు మారిన ప్రజల సమస్యేలు పరిష్కారానికి నోచుకోవడం లేదని అన్నారు. విద్యా వైద్యం కార్పొరేట్ పెద్దల చేతుల్లోకి పోవడం వలన విద్యా అందని ద్రాక్ష లా మారిపోయిందని అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులు పేదలను దోచుకుంటున్నాయని అన్నారు. ప్రభుత్వ దావఖానాలు మందులు వసతుల కొరత తీవ్రంగా ఉందని, బడ్జెట్ కేటాయించి మెరుగయినా వైద్యం అందించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోవాలిని సమస్య పరిష్కారంకి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో కేవీపీస్ జిల్లా సహాయ కార్యదర్శి బొల్లు రవీందర్, వెంకటేష్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ః చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ట్రినీటి విద్యాసంస్థల ఆధ్వర్యంలో జ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గరువారావు హాజరై మాట్లాడుతూ మానసికంగా శారీరకంగా ధ్యానం ఉత్తేజపరుస్తుందని తెలిపారు. అనంతరం విద్యార్థులచే, ఉపాధ్యాయులతో ధ్యానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల, చైర్మన్ కేవిపీ కృష్ణారావు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

**చౌటుప్పల్ ః** ధ్యానం అన్ని సమస్యలను, సమగ్ర ఆరోగ్యానికి పరిష్కారం అని ప్రతి



వ్యక్తి ధ్యానాన్ని దినచర్యలో భాగం చేసుకోవాలని యోగా సాధకులు చినుకని యువరాజు అన్నారు. చౌటుప్పల్ మండలంలోని పంతంగి గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అంతర్జా తీయ ధ్యాన దినోత్సవం పురస్కరించుకొని కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి యోగా సాధకులు చినుకని యువరాజు హాజరై మాట్లాడుతూ వసుదైక కుటుంబకం అనే సూత్రాన్ని బలంగా విశ్వసించేది భారత్ అని అన్నారు. ధ్యానం ద్వారా మానసిక స్పష్టత, ఒత్తిడి తగ్గింపు, ఎమోషనల్ బ్యాలెన్స్ శాంతి శ్రేయస్సు ఆధ్యాత్మిక ఎదుగుదల ఉంటుందని తెలిపారు. ఆరోగ్యాన్ని కాపాటుకోవడంలో మెరుగుపంచడంలో ధ్యానం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఐక్యరాజ్యసమితి ప్రపంచ ధ్యాన దినోత్సవంగా గుర్తించడం పట్ల ధ్యాన దినోత్సవం గా ప్రకటించి నందుకు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులచే ఉపాధ్యాయులచే ధ్యానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక జిల్లా పరిషత్ పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

భూదాన్ పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని కనుముక్కుల గ్రామంలో ఇటీవల మరణించిన దేవరపల్లి మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులకు శనివారము గ్రామంలోని రెడ్డి యువజన సంఘం ఆధ్వర్యంలో రూ .20 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు కోట రమణారెడ్డి ,కోట అజిత్ రెడ్డి, కోట మధుసూదన్ రెడ్డి ,కోట శ్రీను రెడ్డి, కోట రంగారెడ్డి ,దేవరపల్లి జంగారెడ్డి, కోట అనిల్ రెడ్డి ,కోట ప్రకాష్ రెడ్డి, కూసుకుంట్ల రమేష్ రెడ్డి ,కోట మహేందర్ రెడ్డి, లింగారెడ్డి, ప్రదీప్ రెడ్డి ఉన్నారు.

# చనిపోయిన ఆశా కార్యకర్తల కుటుంబాలకు న్యాయం చేయాలి

కోదాడ, మేజర్‌న్యూస్ : అనారోగ్య కారణాలతో లేదా, ప్రమాదవశాత్తు, ఇది నిర్వహణలో ఉన్నటువంటి ఆశా కార్యకర్తలు చనిపోతే వారి కుటుంబంలో ఉన్నటువంటి అర్హులైన ఒకరికి ఆశా కార్యకర్తగా అవకాశం కల్పించాలని, వారి కుటుంబానికి న్యాయం చేయాలని తెలంగాణ వైద్య, ప్రజారోగ్య ఉద్యోగుల సంఘం హెచ్ వన్ ఐఎన్‌టియుసి అనుబంధ సంఘ యూనియన్ జిల్లా అధ్యక్ష మరియు ప్రధాన కార్యదర్శులు బూతురాజు సైదులు, యాతాకుల మధుబాబు లు శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, గ్రామ స్థాయిలో పనిచేసే ఆశ కార్యకర్తలు ప్రభుత్వచే నిర్దేశించబడ్డ అనేక జాతీయ ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలకు చేర వేయిటలో కీలకపాత్ర వహిస్తున్నారని,అటువంటి వారికి ప్రభుత్వం వెన్ను దన్నుగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, వారికి ఆరోగ్య భీమా, ప్రమాద బీమా కల్పించాలని కోరారు, వీటితోపాటు వారు ఉద్యోగ పరంగా ఎదుర్కొన్న అనేక సమస్యలను పరిష్కరించాలని , అర్హత ఉన్న ఆశా కార్యకర్తలకు ఏఎన్ఎం ఉద్యోగం ఇవ్వాలని ,ఆశా కార్యకర్త చనిపోతే ఖర్చులు కింద 25 వేల రూపాయలు అందించాలని డిమాండ్ చేశారు, చనిపోయిన ఆశా కార్యకర్తలలో అర్హులైన వారికి కలెక్టర్ తో మాట్లాడి ఉద్యోగం ఇప్పిస్తానని కోదాడ శాసనసభ్యులు అమ్మ నలమాద పద్మావతి రెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను చేనేత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలి

## కేంద్ర చేనేత జాయింట్ డెవలప్మెంట్ కమిషనర్ నిపున్ పాండే

భూదాన్ పోచంపల్లి, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వ పథకాలను చేనేత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర చేనేత జాయింట్ డెవలప్మెంట్ కమిషనర్ నిపున్ పాండే అన్నారు. శనివారము భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో చేనేత టై అండ్ డై సిల్క్ చీరల ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో చేనేత కళాకారుల తయారీదారుల మరియు దుకాణదారుల స్థితి గతులు తెలుసు కొనుటకు ,వారి అభివృద్ధి కొరకు భారత ప్రభుత్వం అందించు స్కీముల గురించి వాటిని వాడుకునే విధానం గురించి,ఇంకా ఏమి చేస్తే వారికి లాభం చెందుతుంది అని అధ్యయనం చేయడానికి రావడం జరిగిందని తెలిపారు.అందులో భాగంగా వారు పోచంపల్లిలోని పలు చేనేత కళాకారుల ఇండ్లను సందర్శించి కార్మికుల పనితీరును ,రంగులద్దే విధానాన్ని, డిజైన్లు చుట్టే విధానాన్ని, మొగ్గలపై వారు నేయుచున్న ప్రక్రియను పరిశీలించారు. చేనేత పరిశ్రమలో వస్త్రాల తయారీలో ఉన్నటువంటి మెలకువలను వాటి పనితీరులను అసోసియేషన్ అధ్యక్షుడు భారత లవ కుమార్ వారికి వివరిం చారు. అనంతరం టై అండ్ డై అసోసియేషన్ భవనంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పోచంపల్లి ప్రింటింగ్ చీరలను నివారించుట కొరకై వారికి సంఘ ప్రతినిధులు వినతిపత్రం అందజేయగా దానికి స్పందించి ప్రభుత్వ ప్రతినిధులతో అధికారులతో చర్చించి వారు తొందర్లోనే దీనిపై నిర్ణయం తీసుకొని చర్య తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చేనేత సేవా కేంద్రం అధికారి అరుణ్ కుమార్, పవన్, టై అండ్ డై అసోసియేషన్ మాజీ అధ్యక్షులు తడక రమేష్ ,గౌరవ అధ్యక్షులు కర్నాటి బాలరాజు ,కార్యదర్శి ముస్కూరు నరసింహ ,ఉపాధ్యక్షులు ఈపూరి ముత్యాలు, కుడికాల రామ్ నరసింహ,గంజి బాలరాజు ,వనం దశరథ ,మంగళపల్లి రమేష్, రాపోలు శ్రీనివాస్,భారత ఆంజనేయులు ,భారత భూషణం ,కందగట్ల శంకరయ్య ,సీత కృష్ణ ,సత్యనారాయణ ,పాలాది యాదగిరి , బిట్ల గణేష్ ,చేనేత నాయకులు పాల్గొన్నారు.

# కిట్స్‌లో ఘనంగా ధ్యాన దినోత్సవం

కోదాడ, మేజర్‌న్యూస్ : కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో మొట్టమొదటి అంతర్జాతీయ ధ్యాన దినోత్సవంను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ ధ్యాన దినోత్సవానికి హార్ట్ ఫుల్ నెస్ అభ్యసినులు శివ రామ ప్రసాద్ మరియు విజయశ్రీ హాజరై విద్యార్థులకు ధ్యానం యొక్క ఆవశ్యకతను వివరించి విద్యార్థినుల చేత జ్ఞానాన్ని చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ నాగార్జున్ రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ గాంధీ, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఈనెల 26న మహా మండల పూజ

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణ పరిధి హుజూర్నగర్ రోడ్డు లోని సి అయ్యప్ప స్వామి దేవాలయంలో ఈనెల 26న మహా పడిపూజను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు బొలిశెట్టి కృష్ణయ్య తెలిపారు. శనివారం ఆలయ ప్రాంగణంలో పడిపూజ మహొూత్సవం కరపత్రం ఆవిష్కరించి మాట్లాడారు. ఈ మహా పడిపూజో త్సవంలో అయ్యప్ప భక్తులు, అయ్యప్ప మాలదారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివాలయం పూజారి,ఆలయ డైరెక్టర్లు ఈదు లాపురం శ్రీనివాసరావు, వంకాయలపాటి నరసయ్య, సైదులు,రాము పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పిల్లుట్ల శ్రీనివాస్

కోదాడ, మేజర్‌న్యూస్ : బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య కోదాడ పట్టణానికి చెందిన పిల్లుట్ల శ్రీనివాసును బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్‌లోని బీసీ సంక్షేమ సంఘ కార్యాలయంలో శ్రీనివాస్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం పిల్లుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్యకు కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామ, మండల, జిల్లా కమిటీలు వేసి బీసీ సంఘాలను మరింత పటిష్టం చేస్తామని పిల్లుట్ల శ్రీనివాస్ తెలిపారు.

# అమిత్ షా దిష్టి బొమ్మ దహనం

భూదాన్ పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో శనివారము నేతాజీ చౌరస్తా వద్ద కుక్క కుమార్ అధ్యక్షతన దలిత సంఘాలు, అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో భారత రాజ్యంగ నిర్మాత భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షాను రాజీనామా చేయాలని లేదంటే ఎన్డీఏ ప్రభుత్వం తనని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు భారత లవ కుమార్, మాజీ ఎంపీటీసీ కొట్టం కరుణాకర్ రెడ్డి ,కొండమడుగు రాజు ,బస్వయ్య ,కొమ్ము లక్ష్మణ్ ,కరగల్ల కుమార్ ,బ్యాంక్ డైరెక్టర్ కొండమడుగు ఎల్లాస్వామి ,అంబేద్కర్ సంఘం అద్యక్షులు నల్ల నాగేష్ ,కుక్క భిక్షపతి ,నరేష్ ,సన్నీ, శ్రీను ,జగన్ ,భాస్కర్ ,మీసాల గణేష్ ,లింగస్వామి ,వెంకటేష్ ,శ్రీను ,ధనుంజయ ,భిక్షపతి ,వడ్డేపల్లి యధగిరి ,అఖిలపక్ష నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు చెరువులోకి దూసుకెళ్లిన కారు

## తృటిలో తప్పిన ప్రమాదం...

## స్వల్ప గాయాలతో బయటపడ్డ ఇద్దరు వ్యక్తులు

భూదాన్ పోచంపల్లి, మేజర్‌న్యూస్ : ప్రమాదవశాత్తు చెరువులోకి కారు దూసుకెళ్లిన సంఘటన శనివారము భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని జలాల్ పురం గ్రామ చెరువు కట్ట వద్ద చోటుచేసుకుంది.వివరాలలోకి వెళితే మండలంలోని హైదర్ పూర్ గ్రామానికి చెందిన గూడూరు చంద్రారెడ్డి, అతని మామ సగ్గు ఎల్లారెడ్డి తో కలిసి స్విఫ్ట్ కారులో పోచంపల్లి కి వస్తుండగా జలాల్ పురం గ్రామ చెరువు కట్ట వద్ద రాగానే మూల మలుపు వద్ద వేగంగా ఉన్న కారు అదుపుతప్పి రోడ్ పక్కనే ఉన్న బారికేడ్ ను ఢీ కొట్టి చెరువులోకి దూసుకెళ్లింది. కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులు స్వల్ప గాయాలతో త్రుటిలో పెను ప్రమాదం నుండి తప్పించుకున్నారు. ఇటీవల ఇదే చెరువులో కారు దూసుకెళ్లిన సంఘటనలో ఐదుగురు యువకులు మృతి చెందిన సంఘటన మరువకముందే ఇలా జరగడంతో ప్రయాణికులు ,గ్రామస్తులు ,ప్రజలు వెంటనే ప్రమాదాలను నివారించాలని డిమాండ్ చేశారు.

# ప్రాథమిక పాఠశాలలో ఎంపిపిఎస్





గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : ఎంపిపిఎస్ పిట్టలగూడెం పాఠశాలలో ఈనాటి పిటిఎం సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది. మా ఊరిలోని సభ్యులు క్రికెట్ ఆడగా గెలుపొందిన ప్రైజ్ మనీతో పాఠశాలకు విద్యార్థులు కూర్చోవడానికి బెంచీలు చేయించి బహుకరించడం జరిగింది తల్లిదండ్రులు కూడా మూడు బెంచీలు చేయించడం జరిగింది. పాఠశాల అభివృద్ధికి పాటుపడుతున్న అందర్నీ అభినందించడం జరిగింది. ఈనాటి సమావేశానికి విద్యార్థులు తల్లిదండ్రులు సమావేశం ముఖ్య ఉద్దేశం లో భాగంగా వివిధ రకాలైన వంటకాలతో విచ్చేశారు. ఇలాగే మా పాఠశాల అభివృద్ధికి మీరందరూ సహకరించాలని కోరుకోవడం జరిగింది.

# ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని ట్రినిటీ విద్యా సంస్థల ఆధ్వర్యంలో శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని ముందస్తుగా వేడులకు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి గురువారాపు హాజరై మాట్లాడుతూ ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ అని తెలిపారు. ఆయనను ప్రతి ఒక్క విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. అనంతరం గణితము భౌతిక శాస్త్రం పై స్పర్ధ నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ ఇలాంటి పోటీ పరీక్షల ద్వారా విద్యార్థుల యొక్క సామర్ధ్యాలను వెలికి తీయడం మనుముందు జరగబోటి పరీక్ష నందు ఉత్తీర్ణత సాధించి లక్ష్యాలు చేరుకోగల ఉద్దేశంతో పోటీ పరిక్షలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రీనిటీ విద్యాసంస్థల చైర్మన్ కేవిపి కృష్ణారావు, గణిత ఉపాధ్యాయులు, తదితర ఆధ్యాపక బృందం పాల్గోన్నారు.

# ఎక్సైజ్ అ'దికారుల దాడులు

## – దాడుల్లో పట్టుబడ్డ 2026 కేజీల'ల్లం, 100 కేజీలపటిక స్వా'దీనం

## – రెండు వాహనాల సీజ్



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః నియోజకవర్గ పరి'దిలోని నేరేడుచర్లకు చెందిన కంకిపాటి శివగోవిందు, హైదర్‌ఖాన్‌గౌడ, నల్లగొండ జిల్లాకు చెందిన జాకీర్‌పాషా, గరిడేపల్లి మండలంలోని ఎల్‌బినగర్‌కు చెందిన ఒగ్గు'లకష్ణ అనే ముగ్గురు వ్యక్తులు తమ ద్విచక్ర వాహనం హోండా యాక్టీవ్, గూడ్స్ టాటా ఇంట్రపై సుమారు 2026 కేజీల'ల్లం,100 కేజీల పటిక తరలిస్తుండగా శీతల్ తండా వద్ద పటిక,'ల్లంతో పాటు రెండు వాహనాలను స్వా'దీన ం చేసుకుని సీజ్ చేసి నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సిఐ జిన్నా నాగార్జునరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ వెన్నెల, సిబ్బంది నాగయ్య,నాగరాజు,ర వికుమార్, గోపిరెడ్డి,'లు పాల్గొన్నారు.

# శ్రీ స్వర్ణ గిరి దేవాలయంలో వసంత సేవ మహెూత్సవం



భువనగిరి, మేజర్‌న్యూస్ : దేవాలయంలోని శ్రీ అష్టలక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పంచామృతములు, పసుపు, సుగంధ ద్రవ్యాలతో వేద మంత్రోచ్చారణలతో వసంతోత్సవ సేవను ధనుర్మాసం సందర్భంగా శ్రీ గోదాదేవి అమ్మవారికి పసుపు సుగంధ ద్రవ్యాలతో పంచ కలశ పంచామృత అభిషేకం నిర్వహించారు. శోభాయ మానంగా నిర్వహించడం జరిగింది. అనంతరం అర్చక స్వాములు కర్పూర మంగళహారతులు సమర్పించారు.

# అంగరంగ వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : తుర్కపల్లి మండల కేంద్రంలో శివ నర సింహన్ తాంత్రి, డాక్టర్ పి ఎం మనోజ్ తంత్రి, రాచర్ల రమేష్, పెండెం శ్రీనివాస్ గురు స్వాముల ఆధ్వర్యంలో పత్తిపాటి రామారావు 18 వ మహా పడిపూజను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం గణపతి పూజ, శ్రీ సుబ్రహ్మణ్య స్వామి పూజ, కలశపూజ, అమ్మవారి పూజ, అనంతరం అయ్యప్ప స్వామికి 18 రకాల అభిషేకాలు, ఆభరణాల ఊరేగింపు, నిర్వహించి పడిపూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప నామస్మరణతో తుర్కపల్లి ప్రాంతమంతా మారుమోగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్వాములకు, భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు పత్తిపాటి హనుమంత రావు, సీత నరసింహులు, డాక్టర్ ఎస్ రాజు, ఎరుకల అనిల్ గౌడ్, ర్యాకల రాజు, బొట్టు గురుస్వామి, తిప్పారం నాగ,పత్తిపాటి ఆనంద్,పత్తిపాటి సునీల్,బోడ నవీన్, తిప్పారం బహ్మచారి,పుట్టఆంజనేయులు, కట్కురి రాజు,మడిగే వెంకట్ స్వామీ, ఉప్పు పెద్ది రాజు, బోల్లారం రవి, పల్లే నరేష్, శాగర్ల పరామేష్, కురెళ్ల సందీప్, పాముల బాలకృష్ణ,వంగాల ఉదయ్, సుంకి శివ, కొడపక నర్సింహ,లింగాల నరసింహ, రసాల ఐలేష్, బండారి కనకరాజు, వేముల మల్లేష్,ఆదిములం రాజేష్, రసాల ఐలేశ్, సాయి కిరణ్,కార్తిక్, భజన బృందం జగదీష్ సందీప్ సిద్దు పాల్గొన్నారు.

# స్టాఫ్ నర్స్ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

*నల్గొండ జిల్లా బ్యూరో*

పీఏ.పల్లి మండలం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న (2) స్టాఫ్ నర్స్ పోస్టులను భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేసేందుకు ఆసక్తి ఉన్న పీఏపల్లి మండలం లేదా చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన స్థానిక అభ్యర్థులు ఈ పోస్టులకు అర్హులని తెలిపారు.అలాగే అభ్యర్థులు జనరల్ నర్సింగ్ లేదా బిఎస్సీ నర్సింగ్ పూర్తి చేసి ఉండాలని, 18 నుండి 35 సంవత్సరాల లోపు వయసున్న అభ్యర్థులు ఇందుకు అర్హులని, పోస్టుల భర్తీలో మహిళా అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, మండల ప్రత్యేక అధికారి, ఆర్డిఓ, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండల స్థాయి కమిటీ ఈ పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేస్తుందని, ఎంపికైన అభ్యర్థులు ఔట్ సోర్సింగ్ పద్ధతిన నెలకు 19500/- రూపాయల వేతనంతో పనిచేయాల్సి ఉంటుందని, పి.ఏ.పల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ఆవరణలోని క్వార్టర్స్‌లోనే నివాసం ఉండాల్సి ఉంటుందని తెలిపారు. పై నిబంధనలకు కట్టుబడి పని చేసేందుకు ఆసక్తి, అర్హత ఉన్న అభ్యర్థులు పై 2 స్టాఫ్ నర్స్ పోస్టులకు ఈ నెల 31 లోగా పి.ఏ.పల్లి మండల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారికి దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె తెలిపారు.

# ఆశీర్వాద సువార్త స్వస్థత సభలను జయప్రదం చేయండి

సూర్యాపేట, మేజర్‌న్యూస్ ః జనవరి 12, 13, 14 సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగే ఆశీర్వద సువార్త స్వస్థత సభలను జయప్రదం చేయాలని సూర్యాపేట జిల్లా పాస్టర్స్ పెలోషిఫ్ గౌరవ అధ్యక్షులు, మన్నా చర్చ్ సీనియర్ దైవజనులు బిషప్ సాల్మన్‌రాజు, గౌరవ సలహాదారులు రెవ. డా. పి.జాన్‌మార్క్, రెవ. మిట్టగడుపుల కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని రెవ. డా. ధరవత్ లాకునాయక్ రేణుక రీచ్ ఇండియా చర్చ్ నందు జరిగిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. సూర్యాపేట జిల్లా పాస్టర్స్, బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్, హెప్సిబాలు కన్వీనర్లుగా 2025 జనవరి 12, 13, 14 తేదీలలో జరుగు సహోదరులు హ్యారీ గోమ్స్ ప్రసంగికులుగా హ్యారీగోమ్స్ మినిస్ట్రీస్ వారి ఆశీవర్వాద సువార్త స్వస్థత సభలు సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ నందు జరిగే సభలను విజయవంతం చేయాలని కోరారు. సూర్యాపేట పట్టణ పాస్టర్స్ పెలోషిప్ అధ్యక్షులు రెవ. ఇంజమూరి గాబ్రియేల్, నియోజక వర్గం అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్‌లు ప్రార్థించి విజయవంతం చేయాలని పిలుపునిస్తూ పోస్టర్స్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రెవ. డా. రెమడాల రూబెన్, పాస్టర్ జి బాబురావు, పాస్టర్ రాజాబాబు, రెవ. డా. పంది మార్క్, చివ్వెంల అధ్యక్షులు రెవ. గుగులోత్ బాలాజీ నాయక్, సూర్యాపేట రూరల్ అధ్యక్షులు పాస్టర్ యల్క ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రెవ. ఏర్పుల క్రిస్టోఫర్, బానోత్ సుధాకర్, దానియేలు నాయక్, సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జలాల్ పురం చెరువు కట్ట పై

# ప్రమాదాలను నివారించాలని గ్రామస్తుల ధర్నా

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని జలాల్ పురం గ్రామం చెరువు కట్ట మూలమలుపు వద్ద ఇటీవల కారు చెరువులోకి దూసుకెళ్లి ఐదుగురు యువకులు మృతి చెందిన సంఘటన మరవక ముందే శనివారము మరో కారు చెరువులోకి దూసుకెళ్లిన సంఘటన చోటు చేసుకోవడంతో ప్రతినిత్యం ప్రమాదాలకు నిలయం కావడంతో జలాల్ పురం గ్రామస్తులు, పలువురు నాయకులు చెరువు కట్టపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి ఎన్ని ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు ప్రభుత్వం పట్టించుకోవడంలేదని తక్షణమే చెరువు కట్ట రోడ్డు వెడల్పు చేయాలని మూలమలుపు వద్ద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని,చెరువు కట్ట వెంట ప్రహరీ ని నిర్మించాలని, అతివేగంగా వాహనాలు వెళ్లకుండా స్పీడ్ బ్రేకర్లను వేయించాలని డిమాండ్ చేశారు. సంఘటన స్థలానికి ఎస్సై భాస్కర్ రెడ్డి, ఎంఆర్ఐ వెంకట్ రెడ్డి చేరుకొని సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి ఆర్ అండ్ బీ రోడ్డునకు జలాల్ పురం చెరువు వద్ద రోడ్డు సేఫ్టీ (రోడ్డు మార్కింగ్, సైన్ బోర్డు మరియు మెటల్ తో రక్షణ కవచం) లను ఏర్పాటు చేయుటకు 20లక్షల రూపాయలను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఇటీవలనే మంజూరు చేయడం జరిగిందని,ఇట్టి పనులు త్వరలో ప్రారంబించి పూర్తి చేసి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామనడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో నల్ల లక్ష్మణ్,బైరు బాలరాజు గౌడ్, పాలకూర్ల ఆగయ్,యకొయ్యడ శ్రీనివాస్ గౌడ్,గోరంటి ప్రదీప్ రెడ్డి, బైరు వెంకటేష్ గౌడ్,కేసారం కృష్ణారెడ్డి, శాపాక శంకర్, శాపాక శ్యామ్ ,బిక్షపతి, మహేందర్ రెడ్డి, కేసారం రవీందర్,గుండ్ల రమేష్ ముదిరాజ్,భాస్కర్ ముదిరాజ్,దర్శన్ ముదిరాజ్,శ్రీరాములు ముదిరాజ్,పాలకుర్ల నవీన్ గౌడ్,బైరు శివాజీ గౌడ్,ఉపేందర్ గౌడ్,మల్లేష్ గౌడ్,భరత్ గౌడ్,కొయ్యడ శ్రీకాంత్ గౌడ్,గణేష్ గౌడ్,పిట్ట ప్రశాంత్ రెడ్డి,గుండ్ల పరమేష్ ముదిరాజ్,దినేష్ గౌడ్, శశిధర్ రెడ్డి,క్రాంతి కుమార్ గౌడ్,ఆకాష్ ముదిరాజ్,ఊర రామచంద్రం, మక్బూల్ మరియు గ్రామంలోని యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం

# 18వ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలి



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా 18వ వార్షికోత్సవ మహాసభను విజయవంతం చేయాలని సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు దానోజు సత్యనారాయణ చారి అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలో 18 వ వార్షికోత్సవ మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 25వ తేదీ నల్లగొండలో నిర్వహిస్తున్న 18వ వార్షికోత్సవ మహాసభకు మండలంలోని గ్రామీణ వైద్యులందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య, గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి, ప్రధాన కార్యదర్శి దుగ్యాల రవికుమార్, ఉపాధ్యక్షుడు కసిర బోయిన బాలయ్య, కళ్యాణం కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# పొంచి ఉన్న ప్రమాదం



సూర్యాపేట (కలెక్టరేట్), మేజర్‌న్యూస్ : జిల్లా కేంద్రంలోని మూవీ మ్యాక్స్ ఎదురుగా జమ్మిగడ్డ నుండి పొట్టిశ్రీరాములు సెంటర్‌కు వెళ్ళే దారిలో మ్యాన్‌హోల్ కూలిపోయే పరిస్థితిలోఉంది. గత మూడు రోజులుగా ఏ మున్సిపల్ అధికారి పట్టించుకోకపోవడంతో స్థానికులే రాళ్లు, జెండా పాతి వాహనాదారులకు ప్రమాదాలు జరగకుండా హెచ్చరికగా పెట్టారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రమాదం జరగక ముందే మ్యాన్‌హోల్‌ను మరమ్మత్తులు చేయాలని వాహనదారులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ఆస్ట్రేలియాలో మీట్, గ్రీట్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



హాలియా, మేజర్‌న్యూస్ : ఆస్ట్రేలియాలో (ఏసిపి) తెలంగాణ అసోసియేషన్ వారు నిర్వహించిన మీట్, గ్రీట్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ దివంగత మాజీ శాసనసభ్యులు నోముల నర్సింహయ్య 4వ వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పించిన ప్రముఖులు నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ ఆస్ట్రేలియాకు విచ్చేసిన సందర్భంగా శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏసిపి తెలంగాణ ఆసోసియేషన్ నోముల భగత్ కుమార్ మాట్లాడుతూ తన తండ్రి ఆశయ సాధన కోసం కృషి చేస్తానని, ఎవ్వరికీ సమస్య వచ్చిన ఎల్లప్పుడూ అందరికీ అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్ట్రేలియా తెలంగాణ ఎసిపి అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం హర్షనీయం

## డాక్టర్ కంకల ఎలేందర్




రాజపేట, మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం ఆర్‌ఓఆర్ 2024 భూభారతి చట్టాన్ని తీసుకురావటం హర్షనీయమని తెలంగాణ మలిదశ విద్యార్థి ఉద్యమకారుడు డాక్టర్ కంకల ఎలేందర్ పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ గత ప్రభుత్వంలో తీసుకువచ్చిన ధరణి చట్టంలోని లోపాలను సవరిస్తూ తెలంగాణ రైతులకు, ప్రజలకు మేలు చేసే విధంగా నూతన చట్టం ఉన్నదని అలాగే ప్రభుత్వ భూముల పరిరక్షణకు ఈ చట్టం ఉపయోగపడుతుందని అసైన్డ్ భూముల సమస్యను పరిష్కరిస్తూ భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

# ఖైదీలకు ఉచిత న్యాయ సహాయం అందిస్తాం

## – సూర్యాపేట జిల్లా న్యాయసేవా అదికార సంస్థ కార్యదర్శి శ్రీవాణి

హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ : స్వతహాగా న్యాయవాదిని నియమించుకోవడానికి ఆర్థిక స్థోమతలేని ఖైదీలకు న్యాయసేవ అ'దికార సంస్థ తరపున ఉచిత న్యాయవాదిని నియమించి వారికి ఉచిత న్యాయ సహాయం అందిస్తామని సూర్యాపేట జిల్లా న్యాయసేవా అ'దికార సంస్థ కార్యదర్శి శ్రీవాణి ఖైదీలకు తెలిపారు. శనివారం పట్టణంలోని స'జైలును ఆమె తనిఖీ చేసి ఖైదీలతో మాట్లాడారు. "ణికావేశం మూలంగా కేసుల పాలై సమాజంలో అగౌరవపాలు కావద్దని ఆమె ఖైదీలకు హితవు పలికారు. జైలు జీవితం గడపటం మూలంగా జైల్లో ఉన్న వ్యక్తితో పాటుగా అతని కుటుంబం కూడా సమాజంలో చిన్నచూపుకు గురవుతుందని అది వారి యొక్క మానసిక ప్రవర్తనపై తీవ్ర ప్రభావం కలుగజేస్తుందని ఆమె వివరించారు. క'లు,పంతాలు, పట్టింపులు, కర్కశ స్వభావానికి దూరంగా ఉండాలని ఒక వ్యక్తం నేరం చేశాడా లేదా అనేది న్యాయస్థానంలో రుజువు కాకపోయినప్పటికి అతని మనస్సా'గా ఖచ్చితంగా తెలుస్తుందన్నారు. జిల్లా వ్యాప్తంగా అనేక మంది ఖైదీలకు ఉచిత న్యాయ సహాయాన్ని ఇప్పటికే అందించామని భవిష్యత్తులో కూడా అదే వరవడి కొనసాగుతుందని ఆమె సూచించారు.స' జైలులో ఏమైనా సమస్యలు ఉంటే తనకు ప్రత్య'ంగా లేఖ ద్వారా తెలియపర్చాలని ఆమె ఖైదీలకు సూచించారు.స'జైలును "ణ్ణంగా పరిశీలించిన ఆమె స' జైలు యొక్క నిర్వహణ,పచ్చదనం, పరిశుభ్రత పట్ల సంతప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు,మంత్రిప్రగడ సుందర రాఘవరావు, రామినేని వెంకటేష్ ,జిల్లా ఉచిత న్యాయ సహాయ న్యాయవాదులు సత్యనారాయణ పిల్లె, వెంకట రత్నం, భట్టిపల్లి ప్రవీణ్,స' జైలు సూపరిండెంట్ మంగ్లానాయక్, జైలు సిబ్బంది మంత్రిప్రగడ సీతారామచంద్రరావు, ప్రవీణ్,రామకష్ణ, సైదిరెడ్డి, మౌలాబి,శారద, న్యాయసేవా అ'దికార సంస్థ సిబ్బంది కవిత, సుశీల,జానయ్య,పారాలీగల్ వాలంటీర్లు ఖాసీం,అమల పాల్గొన్నారు.



# యన్.పి.యల్ క్రికెట్ విజేత మార్నింగ్ లెజెండ్



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : యువత క్రీడలలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినీమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్జీ కళాశాలలో నిర్వహిస్తున్న నల్గొండ ప్రీమియర్ లీగ్ సీజన్-5 క్రికెట్ పోటీలు శుక్రవారం ముగిశాయి. ఫైనల్ మ్యాచ్‌లో మార్నింగ్ లెజెండ్ జట్టు గెలుపొంది విజేతగా నిలువగా, ఆర్పిఎన్ జట్టు రన్నర్‌గా నిలిచింది. ఈ సందర్భంగా ఎన్.జి.కళాశాల ఆవరణలో శుక్రవారం జరిగిన ముగింపు వేడుకలలో విజేతగా నిలిచిన మార్నింగ్ లెజెండ్ జట్టుకు 2 లక్షల 116 రూపాయల నగదు బహుమతి, ద్వితీయ స్థానంలో నిలిచిన ఆర్‌పిఎన్ జట్టుకు 1 లక్ష 116 రూపాయలు నగదు బహుమతి, ట్రోఫీలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్చంద్ర పవర్, జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ తో కలిసి విజేతలకు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ క్రీడలలో గెలుపు ఓటములు సహజమని, ఓటమి విజయానికి నాంది కావాలని అన్నారు. మనిషి అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదని, ప్రతి ఒక్కరూ బాగా కష్టపడి పనిచేసే పైకి రావాలని పిలుపునిచ్చారు. ఎన్జీ కళాశాల మైదానాన్ని భవిష్యత్తులో అందరికీ అనుకూలంగా ఉండే విధంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. జిల్లా అభివృద్ధిలో భాగంగా ఎస్ఎల్బీసీకి రూ. 4,000 కోట్ల రూపాయలను మంజూరు చేయించి టన్నెల్ను తవ్వే మిషన్ బేరింగ్‌ను అమెరికా నుంచి తెప్పిస్తున్నామని అన్నారు. అభివృద్ధి,సంక్షేమ పథకాలను ముందుకు తీసుకెళ్తూ నల్లగొండను బంగారు కొండగా చేస్తానని స్పష్టం చేశారు. నల్గొండ పట్టణంలో ప్రమాదాలను నివారించేందుకు, ట్రాఫిక్ జామున నియంత్రించేందుకు ఉద్దేశించి చేపట్టిన ఔటర్ రింగ్ రోడ్డు పనులను త్వరలోనే ప్రారంభిస్తామని అన్నారు.

## శరత్ చంద్ర పవర్

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి మాట్లాడుతూ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకుంటేనే యువత శారీరకంగా దృఢంగా ఉంటారని అన్నారు. ఆరోగ్యంతో పాటు చదువు పైన దృష్టి సారించాలని క్రీడాకారులను కోరారు. గెలుపొందిన జట్లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఎస్పీ శరత్చంద్ర పవర్ మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. క్రీడలు మనిషి జీవితంలో అతి ముఖ్యమైనవని ఓడిన వారు గెలిచిన వారిని స్ఫూర్తిగా తీసుకొని విజయాన్ని సాధించే దిశగా ముందుకు పోవాలన్నారు. జిల్లాలో డ్రగ్స్ నిర్మూలల్లో భాగంగా మిషన్ పరివర్తన తీసుకురావడం జరిగిందని, దీనికి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, నల్లగొండ మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, కౌన్సిలర్లు, ఆర్గనైజర్స్ ఆంగోతు ప్రదీప్ నాయక్, కేసాని వేణుగోపాల్ రెడ్డి, ముత్తినేని నాగేశ్వర రావు, బోనగిరి ప్రభాకర్, ఆలకుంట్ల మోహన్ బాబు, పాలకూరి శ్రీధర్, పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుడుకి నివాళులు అర్పించిన లక్ష్మయ్య

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ మండలం పెద్ద సూరారం గ్రామంలో యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తంతెనపల్లి రామలింగం తండ్రి తంతేనపెల్లి రామచంద్రు ఆనారోగ్యంతో మృతి చెందాడు. నల్లగొండ మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య పెద్ద సూరారం గ్రామంలో తంతేనపెల్లి రామచంద్రు పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో మాజి ఎంపీటీసీ పెండం రత్నమాల పాండు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పిల్లి యాదగిరి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కెవిఆర్ సతీష్ తదితరులు ఉన్నారు. ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కేంద్రంలో ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించడం జరిగింది ఆమరణ నిరాహార దీక్ష తీసుకున్న రాష్ట్ర కార్యదర్శి రాంబాబు, జిల్లా అధ్యక్షులు శ్రీను ఈ ఆమరణ నిరాహార దీక్ష విద్య వైద్యం, ఉపాధి భూమి ఇల్లు అంశాల మీద సమరానికి సిద్ధం చేసుకుని ఆమరణ నిరాహార దీక్ష చేయడం జరుగుతుంది కాబట్టి మరి ఆమరణ నిరాహార దీక్షకు అన్ని కుల సంఘాల నాయకులు మద్దతు తెలుపుతూ సమాజంలో జరుగుతున్న అసమానతలకు నిలువెత్తు రూపం ఈ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాబట్టి దీన్ని గుర్తుపెట్టుకొని ప్రభుత్వాలు వెంటనే విద్యా వైద్య ఉపాధి భూమి ఇల్లు ప్రతి మనిషికి ఇవ్వాలని ధర్మసమాజ్ పార్టీ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టడం జరుగుతుందని తెలియజేయడం జరుగుతుంది.

